నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం మే 03, 2024 www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన కమ్మరి విశ్వనాథం(60) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ పార్టీ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ సర్పంచ్ కప్పరి బుచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసి డెంట్ రాచమల్ల యాదగిరి, అభిమన్యు ఉపాధ్యక్షులు సున్నం శ్రీనివాస్, పార్టీ నాయకులు విజయ కుమార్, భీమగళ్ల నరసింహులు, పోలేముని లింగం, టౌన్ ప్రెసిడెంట్ మల్లెపాగ రామకృష్ణ, పాలకొండ నవీన్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ -బాలానగర్ మహబూబ్‌నగర్

పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి విజయ శ్రీనివాస్ నాయక్ గురువారం సాయంత్రం బాలానగర్ మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభ్యర్థి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,యువకులు తమకే మద్దతు ఉంటుందని ఆమె అన్నారు .బైక్ ర్యాలీ షాద్నగర్ నుండి బాలానగర్ మండలం వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరూ ఒక గిరిజన మహిళలకు కత్తెర గుర్తుకేఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గిరిజన తండాలను రెవిన్ కార్యాలయాలుగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. అమలారా .అక్కలారా .అన్నలారా. తమ్ముల్లారా .బంజారా మహిళలకు మద్దతు ప్రకటిస్తూ కత్తెర గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కొనియాడారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ పిలుపు ఇచ్చారు గురువారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే . సందర్భంగ మహబూబ్ నగర్ మండలంలోని మచ్చన్ పల్లి గ్రామంలో అపార్టీ మండల నాయకులు హన్మంతు తో కలిసి సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో లక్షలాదిమంది పనిచేస్తున్న సందర్భంలో మాకు 12 గంటల పని దినం వద్దు, ఎనిమిది గంటల పని దినం కల్పించాలని లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విరోచితమైనటువంటి పోరాటం నడుపుతున్నటువంటి సందర్భంలో అప్పటి ప్రభుత్వం కార్మికులపై పోలీసులతో కాల్పులు జరిపి వేలాది మంది కార్మికుల ను పొట్టన పెట్టుకోవడం జరిగిందన్నారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో కార్మికుల రక్తంతో తడిసిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని ………ప్రపంచ కార్మికులారా ఏకంకండినినినాదం ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాలలో పని గంటలపై ప్రపంచ దేశాలలో కార్మికులు పెద్ద ఎత్తు నా పోరాటాలు చేస్తూ వచ్చారు కావున చికాకు అమరవీరుల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కార్మిక చట్టాలను అమలు చేయుటకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దున్న ఖాదర్ రాములు, నాగన్న ,చెన్నయ్య, మానెమ్మ తదితరులు పాల్గొన్నారు

చేవెళ్ల గడ్డ బీఆర్ఎస్ అడ్డా : జడ్పీటీసీ



నవతెలంగాణ-గండీడ్

చేవెళ్ల గడ్డ బీఆర్ఎస్ అడ్డాఅని జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని వెన్నచెడ్,జక్లపల్లి,రుసుంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్లఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎంపీ ఎలక్షన్లలో రెండు పర్యాయాలు బీఆర్ఎస్ అభ్యర్థులే ఎంపీలుగా గెలుపొందడం ఈసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. అమలు కానీ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను నిండా మంచిదన్నారు.గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఐదు నెలలకే ప్రజలు విమర్శలు గుర్తిస్తున్నారన్నారు.ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తు పై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలోబీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్, చెవుల వెంకటయ్య,మొగులయ్యవివిధ గ్రామాల గ్రామాధ్యక్షులు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో గురువారం 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మెరుగైన ఫిట్ నెస్ కోసం కరాటే ప్రాక్టీస్ చేయాలని కోరారు. కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుడడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ని అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ కరాటే నేర్చుకునేవారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. కరాటే శిక్షణ శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కింగ్ షోటోకాస్ ఆధ్వర్యంలో 26 ఏళ్ల నుంచి ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు. కరాటే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో కింగ్ షోటో కాన్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదత్ అలీ సాదుల్ల, అక్బర్, కరాటే విద్యార్థులు ఆర్ట్ జమీల్, ఖాజా పాషా, చాంద్ పాషా, తౌహీద్, షరీఫ్, సాయి ప్రణీత్, నవీన్ పాల్గొన్నారు.

మోడీ పాలనలో కార్మిక చట్టాలకు సమాధి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రంలోని మోడీ పదేళ్ల పాలనలో కార్మిక చట్టాలకు సమాధి కట్టారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి ధ్వజమెత్తారు. 138వ మే డే వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వైద్య సిబ్బంది ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మేడే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-బ్రిటిష్ కాలంలోనే కార్మిక వర్గం అశేష త్యాగాలు చేసి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పారిశ్రామిక కార్పొరేటు దోపిడి శక్తులకు ఊడిగం చేస్తూ బహుళ జాతి సంస్థల ఏజెంట్ మారి సవరణ పేరుతో 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులపై, సంక్షేమంపై గొడ్డలి వేటు వేస్తుందని మండిపడ్డారు. 8 గంటల పని దినం సూచికగా మేడే జరుపుకుంటున్న ఈ తరుణంలో మోడీ ప్రభుత్వం మళ్లీ 12 గంటల పని విధానం అమలుకు ఎర్ర తివాచీ పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నాయకులు సాయి ప్రకాష్,బి. చెన్నయ్య,జే. నరసింహ, దేవానంద్, రంగన్న,నరసింహ, శ్రీనివాస్,విజయ మోహన్ రెడ్డి,రామకృష్ణ, లక్ష్మి, చిట్టెమ్మ జంగమ్మ,జయమ్మ,చందన, కృష్ణమ్మ,బాలమణీ,నాగమ్మ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా

'అమర రాజా కంపెనీని నిర్మాణం'

- ఐటీ పార్కు పేరుతో భూములు కొని..ప్రాణాంతక అమర రాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణం
- మానవ మనుగడకే ప్రమాదకరమైన కంపెనీ
- 470 ఎకరాలు కొని కంపెనీ నిర్మాణ పనులు
- బ్యాటరీ కంపెనీ వెదజల్లే లిథియా వల్ల క్యాన్సర్, కిడ్నీ, చర్మ వ్యాధులు
- చిత్తూరు వాళ్లు అడ్డుకుంటే పాలమూరు తీసుకొచ్చిన నాయకులు
- ఇథనాల్ కంపెనీ ముప్పు తొలగకముందే మరో విషతుల్యమైన కంపెనీ ఏర్పాటు
- కంపెనీ నిర్మాణ పనులు నిలపాలని గ్రామస్తుల ఆందోళన





"ఐఐటీ పూర్తి చేసిన మా పిల్లలకు ఇక్కడే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వస్తాయంటే నమ్మినం. ఐట్ పార్కు ఏర్పడితే ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తోందనుకున్నాం. ముఖ్యంగా ఈ ప్రాంతం సాంకేతికంగా అభివృద్ధి చెందుతుందంటే.. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న మా భూములను తక్కువ ధరకే ఇచ్చేశాం. కానీ ఆ ఐటీ పార్కు పేరుతో కొనుగోలు చేసిన మా భూములను ప్రాణాంతక అమర రాజా బ్యాటరీ కంపెనీ ఏర్పాటుకు ఇవ్వడం దారుణం. ఈ కంపెనీ నుంచి వెదజల్లే లిథియా యాసిడ్ వల్ల కిడ్నీ, చర్మం, గుండెకు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి కాలుష్య కంపెనీలకు పట్టణాలకు దూరంగా పెట్టాల్సింది పోయి మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని ఎదిర 4 వార్డు శివారులో ఏర్పాటు చేస్తుండటం ప్రజల జీవితాలతో ఆడుకోవడమే." అని ఈ ప్రాంత ప్రజలు 40 రోజులుగా కంపెనీ ఆపాలని డిమాండ్ చేస్తే ఆందోళన నిర్వహిస్తున్నారు. కాగా, నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని ఇథనాల్ కంపెనీ ఆందోళన సద్దుమనగకముందే మరో కంపెనీ వచ్చి పాలమూరు ప్రజలకు రోగాలను తెచ్చిపెడుతుండటంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఎదిర 4 వార్డు శివారులో రెండేండ్ల క్రితం సుమారు 500 ఎకరాల సాగు భూముని ఐటీ పార్కు పేరుతో గత రాష్ట్ర ప్రభుత్వం పేదల నుంచి సేకరించింది. హైదరాబాద్-కర్నూలు జాతీయ రహదారి సమీపంలో ఎకరాకు రెండు కోట్లకు పైగా విలువ చేసే భూములను కేవలం రూ. 10 లక్షలకే ఖరీదు చేశారు. సర్వేనెంబరు 556, 607లో బలవంతంగా బెదిరించి భూములను లాక్కొన్నారు. ఇక్కడ కంపెనీ నిర్మిస్తే.. తమ భూములు ఎకరాకు లక్షకు మించి ఎవరూ.. కొనరని చెప్పి బలవంతంగా కొనుగోలు చేశారు. ఎవరైనా భూమి అమ్మకపోతే వారి భూములకు రహదారి లేకుండా చేసి భయభ్రాంతులకు గురిచేశారు. తప్పని పరిస్థితుల్లో పేదలు సాగు భూములను వదలుకున్నారు. ఐటీ పార్కు పేరుతో కొనుగోలు చేసిన భూముల్లో అమర రాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణ పనులు మొదలు పెట్టారు. అత్యంత ప్రమాదకరమైన అమర రాజా కంపెనీని ఆవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. అలా కాకుండా జడ్చర్ల, మహబూబ్‌నగర్, దివిటిపల్లి, ఎదిర, అంబటి సిద్ధాయిపల్లి గ్రామాల మధ్య ఈ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారు. బ్యాటరీలు తయారయ్యే ఈ కంపెనీ నుంచి వచ్చే లిథియం అనే యాసిడ్ సుమారు 50 కిలోమీటర్ల వరకు రేడియేషన్‌ను వ్యాప్తి చేస్తుంది. అంతేకాదు, 1000 ఫీట్ల వరకు బోరు బావులు తవ్వి కంపెనీ నుంచి వచ్చిన కాలుష్య నీటిని బోరు బావుల్లోకి వదులుతారు. ఈ కాలుష్యం, విషతుల్యపు నీరు.. వెదజల్లిన ప్రాంతంలోని ప్రజలకు కిడ్నీ, చర్మ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఇక్కడ ఆహార పంటలు పండవు. పండినా.. అవీ విషతుల్యంగా మారతాయి. పక్షులు, జంతువులు సైతం ఈ నీళ్ల తాగితే మృత్యువాత పడతాయి.



చిత్తూరు నుంచి మహబూబ్‌నగర్‌కు..

అమరరాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించే రోజుల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చింది. దాంతో అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఏపీలోని చిత్తూరు జిల్లా తిరుపతిలో ఉండే అమర రాజా బ్యాటరీ కంపెనీని ప్రదేశాన్ని చూయించడానికి ఇక్కడి నుంచి అక్కడికి రెండు బస్సుల్లో గ్రామ ప్రజలను తీసుకెళ్లారు. అయితే ఆ కంపెనీ అప్పటికే అక్కడ మూతపడి పాలమూరుకు తరలించిన విషయం గ్రామ ప్రజలకు తెలియదు. దాంతో మూతపడ్డ కంపెనీ కాలుష్యం వీరికి ఎక్కడా కనబడలేదు. అదే ప్రదేశంలో అపార్టుమెంట్లు వెలిసి భాగ్యనగరాన్ని తలపించిందంట. ఈ పర్యటన ద్వారా అక్కడి నుంచి అమర రాజా బ్యాటరీ కంపెనీ తరలించి ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఎవరికి ఎలాంటి నష్టం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. తిరుపతిలో ఉండే కంపెనీ మూతపడ్డ తర్వాత కాలుష్యం ఎలా ఉంటుంది? తిరుపతి ప్రాంతంలో ప్రజలు ఆందోళన చేయడం వల్లనే అక్కడి నుండి పాలమూరు తరలించిన సంగతి ప్రజలకు తెలియకపోవడం గమనార్హం.

పరిగణలోకి తీసుకోని గ్రామసభల అభిప్రాయం

ఐటీ పార్కు పేరుతో కొనుగోలు చేసిన భూముల్లో అమరరాజా కంపెనీ ఏర్పాటు విషయంలో ప్రజల అభిప్రాయం తీసుకోలేదు. తమ ప్రాంతంలో అమరరాజా బ్యాటరీ కంపెనీ వద్దని ఎదిర, దివిటిపల్లి, అంబటి సిద్దాయపల్లి గ్రామ సభలు తీర్మానం చేశాయి. అయినా తీర్మానాలను పక్కన బెట్టి ఇక్కడ పనులకు అనుమతులు ఇచ్చారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల మనోభావాలకు అనుగుణంగా కంపెనీలను ఏర్పాటు చేయాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఇక్కడ అమర రాజా కంపెనీని నిర్మాణం చేయొద్దు



పేదలు తమ భూములు ఐటీ పార్కు కోసం ఇచ్చారు. ప్రాణాంతకమైన కంపెనీల కోసం కాదు. బ్యాటరీ కంపెనీ నుంచి వెదజల్లే లిథియం అనే యాసిడ్ ప్రమాదకరమైంది. ఈ కంపెనీ ఏర్పాటయితే ఈ ప్రాంతం మొత్తం మరణ మృదంగా మారు తుంది. రత్నాలు సాగు చేసే భూముల్లో విషం నింపుతామంటే చూస్తూ ఊరుకోం.

ఎం. శ్రీనివాస్‌రెడ్డి, పీఎసీఎస్ డైరెక్టర్, ఎదిర

కాలుష్య రహిత కంపెనీల ద్వారా ఉపాధి కల్పించాలి



ఐటీ పార్కు పేరుతో భూములను కొనుగోలు చేసి ఉపాధి కోసం కంపెనీలు నిర్మిస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అమర రాజా కంపెనీ ప్రాణాంతకమైనది అని ప్రజలకు అనుమానాలున్నాయి. దాన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

\- నల్లవెల్లి కురుమూర్తి , సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ తప్పదు

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- హన్వాడ

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పదని ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇబ్రహీంబాద్ తిరుమ లగిరి పులిపోనిపల్లి నాగినూని పల్లి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పుట్టిన పార్టీ అని వారికి అండగా ఉంటుందని అన్నారు. అందుకే ఆరోగ్యశ్రీ లాంటి పథకానికి నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వకుండా కాలయాపన చేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇండ్లను పేదలకు ఇచ్చిన ప్రజా ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు ఎన్నికల కోడ్ అయిన వెంటనే నియోజక వర్గానికి 4 వేలు బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చి ఇల్లు లేని వారికి ఇస్తామని అన్నారు. 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం ఇచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు కూలీ అందుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రవేశపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ కృష్ణయ్య సత్య రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి సురేందర్ రెడ్డి జోగు వాసు ఎర్ర ఆంజనేయులు ఎర్ర సత్తయ్య సరూప రెడ్డి వెంకటయ్య ఎల్లారెడ్డి స్వరూప రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ- బాలానగర్

ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్న దృశ్య మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోట కూడా వెళ్లి వారికి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఉపాధి కూలీ 400 రూపాయలు పెరుగుతుందని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర రెడ్డి అన్నారు .గురువారం బాలానగర్ మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి పలు గిరిజన తండాలలో ఇల్లు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని హేమాచపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని చేతి గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రచారం నిర్వహించారు.

చెరువులో పడి మహిళ మృతి

నవతెలంగాణ- జడ్చర్ల

ప్రమాదవశత్తు చెరువులో పడి మహిళ మృతి చేందింది. జడ్చర్ల పట్టణంలోని కావరం పేట నల్లచెరువులో ఉదయం ఒక మహిళా శవం కనిపించింది. మహిళను గుర్తించిన స్థానికులు మహిళా ఒక కొడుకు అయిన ఏక్కం పెద్ద ఆంజనేయులుకు తెలియడం జరిగింది. చనిపోయిన మహిళ ఎక్కం నాగమ్మ 75 సంవత్సరాలు గా గుర్తించారు. చనిపోయిన మహిళకు కల్లు తాగే అలవాటు ఉంది అని చెప్పాడు. కల్లు తాగి న మైకంలో చెరువులో కాలుజారు పడి చనిపోయి ఉండొచ్చు అని మహిళా యొక్క కొడుకు ఎక్కంపెద్ద ఆంజనేయులు అన్నాడు. దీనిపైన ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలమూరులో గెలుపెవరిదో

- పోటీ పడుతున్న 25 మంది అభ్యర్థులు.
- ప్రధానంగా పోటీపడుతున్న మూడు పార్టీలు



నవ తెలంగాణ -బాలానగర్

గల్లీ అభివృద్ధి కోసం ఢిల్లీలో సీటు కోసం మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానంగా గుర్తింపు పొందిన మూడు పార్టీల సహితం 25 మంది ఢిల్లీ సీట్ కోసం పోటీపడుతున్నారు. ఒకరి కంటే ఒకరు ఎత్తుకుపోయేతగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి పోటీపడుతున్నారు. గెలుపే ధీమగా చేయి గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు .అన్ని మండలాలలో కార్యకర్తలు విస్తృత ప్రచారాన్ని ఇంటింటికి నిర్వహిస్తున్నారు.బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపే ధీమాగా ప్రచారాన్ని ప్రచారం చేస్తున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని గెలిపిమగా మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించారు. ప్రతి మండలములో రోడ్ షో కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు కాంగ్రెస్ టీఆర్ఎస్ ఉత్తుత పార్టీలే బీజేపీ జాతీయ పార్టీ అని ఆమె ధీమా వ్యక్తం చేస్తూ పువ్వు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే మన్నెం శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం లోన ప్రజలు చైతన్యవంతులు అయ్యారని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు రాష్ట్ర మంతట కనిపిస్తున్నాయని ఆయన అన్నారు కారు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో శ్రీనివాస్ రెడ్డిని గెలిపించే బాధ్యత ప్రజలదేనా అని ఆయన కొనియాడుతున్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థుల గెలుపు ధీమా.

గల్లి అభివృద్ధి కోసం ఢిల్లీలో సీటు కోసం మహ బూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుండి దాదాపు 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ ,గిరిజన యువకులు పార్లమెంట్ సీటు కోసం పోటీపడుతున్నారు ఈ గెలుపు ఎవరిది వేచి చూడాల్సి ఉంది.

భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీ యే : ఎమ్మెల్యే యెన్నం



నవతెలంగాణ - మహబూబ్ నగర్

భవిష్యత్తు అంతా ఇక కాంగ్రెస్ పార్టీదే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ మండలం తెలుగు గూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలో మొత్తం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు అని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని, అందుకే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రతి రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరి ప్రజాసేవలో నిమగ్నమయ్యారు అని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అనేది ఇక భ్రమే అని , బిజెపి మునిగే పడవ లాంటిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లు నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, తెలుగు గూడెం ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆంజనేయులు, కుమ్మరి రాములు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన కావలి అనసూయమ్మ(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి .అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ బచ్చిరెడ్డి, హన్మగళ్ల నర్సింహులు, ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, కావలి రామకృష్ణ, దేవేందర్, సత్తయ్య యాదగిరి, , విజయ్, లింగం, సున్నం శ్రీనివాస్, నవీన్‌గ్రామస్తులు,యువసేన సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోనే మనిషికి గొప్ప స్థానం

మహబూబ్ నగర్ : మన సమాజంలో విద్య ఒక్కటే మనిషి గొప్ప స్థానం కల్పిస్తుందని సాయికి తల వేదిక జిల్లా అధ్యక్షు లు శంకర్ గౌడ్ అన్నారు. గురువారం ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో 960/1000 కి సాధించిన ఇంటర్2వ సంవత్సరం విద్యార్తి మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన సాత్విక్ మరియు ఇంటర్ మొదటి సంవత్సరం 464/470 సాదించిన శ్రీవినయ విద్యార్థులను ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించారు. పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రణాళిక ప్రకారం చదవి విజయం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో బి.శ్రీనివాస్, అరవింద్, నాగమణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం : ఎమ్మెల్యే



పెబ్బేరు : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామనికి చెందిన కేతముని గాలెన్న గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఇట్టి విష యాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఎమ్మెల్యే మేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన వంతుగా రూ.5,000 లు మేఘారెడ్డి చేయూత కింద ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ రూ.5000లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మారమని నాగన్న , వనం మల్లేష్‌యాదవ్ , మేకల రాముడు , వీరస్వామి సాగర్ , బొగ్గుల భరత్ , క్యాతముని ఎల్ల స్వామీ ,కాంగ్రెస్ యువ నాయకులు సాయి సాగర్ ,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ



వనపర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొత్తకోటలో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్ సభా స్థలాన్ని, కొత్తకోట చౌరస్తాను, హెలీప్యాడ్, వీ ఐ పీ పార్కింగ్, ట్రాఫిక్ రూ ట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. అనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్లపై అధికా రులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంబడి అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ వీరా రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వ రరావు కొత్తకోట సి.ఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఎస్.ఐ మంజునాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



మల్లు రవి కి మెజారిటీ ఇవ్వండి

నవతెలంగాణ వనపర్తి : నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి చేతు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఓటర్లను కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో గురువారం 7 వ రోజు మార్నింగ్ వాక్ లో కుమ్మరి గేరి సవరన్ వీధి పోచమ్మ గుడి మీదుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో కుమ్మరిగేరిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కుమ్మరి గిరిలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఎంపీ ఎన్నికల తర్వాత సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు కావున త్వరలోనే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వనపర్తి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ మెంబర్స్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

అమరచింత : పదవ తరగతి పరీక్షల్లో మండల టాపరుగా, జిల్లాస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తస్లీమాకు గురువారం అమరచింతలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కమేట సౌజన్య రెడ్డి సన్మానం చేశారు. ఎస్ఎస్సి పరీక్షల్లో తస్లీమా 9.5 జిపిఏ సాధించి అమరచింతకు పేరు ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థినికి సన్మానం చేశారు. అలాగే ఆ విద్యార్థినికి సౌజన్య రెడ్డి 10,000 రూపాయలు నగదును ప్రోత్సాహంగా ఇచ్చారు. పాఠశాలలోని విద్యార్థులు శ్రీకాంత్ 8.8, వీరేష్ 8.7, శ్రీనాథ్ 8.5, సిద్రమినా 8.5 గ్రేడులు సాధించిన విద్యార్థుల కూడా సన్మానం చేసి ఆ విద్యార్థులకు 5000 రూపాయలను నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాముడు, ఉపాధ్యాయులు రాజేష్, విజయ్ ప్రకాష్, వెంకటన్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చదువుతూనే సమాజంలో గౌరవం

- మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ

వనపర్తి : లక్ష్యం, పట్టుదలతో చదువుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుందని వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ లో 1000/ 960 మార్కులతో వనపర్తి టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం వారు సానియాను వేరువేరుగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం ఎంతో మంచిదని, దీని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగం, లేదా స్వయం ఉపాధిలో స్థిరపడవచ్చని అన్నారు. ప్రత్యేక శ్రద్ధతో చదువుకొని ఎంచుకున్న రంగానికి చేరుకోవాలని, అప్పుడే చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, చీర్ల గోపి, ఎడవల్లి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నీటి ట్యాంకు ఏర్పాటు

ఆత్మకూరు : మండలంలోని పిన్నెంచర్ల గ్రామంలో గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్ వారి తల్లిదండ్రులైన కుమ్మరి చిన్న కిష్టన్న, కుమ్మరి దేవిని లక్ష్మీ దేవమ్మ గారి జ్ఞాపకార్థం పిన్నంచెర్ల రహదారి ప్రక్కన దర్గా దగ్గర సొంత ఖర్చులతో బోర్ వేసి నీటి ట్యాంకును నిర్మించడం జరిగింది. ఇట్టి ట్యాంక్ ను గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు నీటి సదుపాయం కల్పించినందుకు శంకర్ ను అభినందించారు. ఇటి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, గ్రామ నాయకులు , కార్య కర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5న రాహుల్‌గాంధీ సభను జయప్రదం చేయాలి

- బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు: నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల ఐదున ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.గురువారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ వనపర్తి నియోజకవ ర్గం నుంచి 5000 మందితో రాహుల్ సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని వనపర్తి నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

" మేడే స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలి "

అమరచింత: అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన వీరోచిత పోరాట ఫలితంగా మేడే కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారని మేడే స్ఫూర్తిగా తీసుకొని కార్మికులందరూ తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) అమరచింత పట్టణ కార్యదర్శి బీ వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో మే డే వేడుకలను జరుపుకున్నారు. సీపీఐ(ఎం) గ్రామ నాయ కులు మొగిలన్న మేడే ను పురస్కరించుకుని ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బీ వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర నష్ట దాయక కార్మిక చట్టాలను తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తోందని ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. కార్మిక హక్కుల పరిష్కారంపై కార్మికులందరూ చైతన్యమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు మహేష్, అంజిరెడ్డి, అంకే శివ, తరుణ్, రవి, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే

ఆత్మకూరు : మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న హర్ గావ్ యేక్ గంటే కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ గ్రామాలలో మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఇప్పటికే కొన్ని అమలవుతున్నాయని, ఎన్నికల కోడ్ వలన మిగతా పథకాలు అమలు చేయలేకపో తున్నామని , కోడ్ ముగిసిన వెంటనే అమలు చేస్తామని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలోని ప్రధాన సమస్యలను రాసుకొని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి బాలకిష్టన్న, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, గోపన్ పేట మాజీ సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ,బీసీ సెల్ పాల్గొన్నారు.

ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు చేయాలి

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి



వనపర్తి : మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఈ.వి.యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి సూచించారు. గురువారం మధ్యాహ్నం ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి వనపర్తి లోని చిట్యాల మార్కెట్ యార్డు గోదాములో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటరును పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బందికి ఇవ్వాల్సిన మెటీరియల్, రూట్ వారీగా వితరణకు అవసరమైన స్థలం, భోజన ఏర్పాట్లు , తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారికి సూచించారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు 19/78, 20/78 ను సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పిస్తున్న కనీస మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కనీస సౌకర్యాల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమీకృత కంట్రోల్ రూం ను పరిశీలించారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాల తనిఖీలను వీడియో ద్వార పరిశీలన, మీడియా ప్రచారాలు రికార్డు చేసేందుకు ఏర్పాటు చేసిన టి.వీలు, సి.విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిశీలన పరిష్కారాలు తదితర ఏర్పాట్లను ఒకేచోట కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం పై సంతృప్తి నీ వ్యక్తం చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కేంద్రంలో రిజిష్టర్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో చేయనున్న ఏర్పాట్లు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్ల పై ఎన్నికల పరిశీలకులను వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమీకృత కంట్రోల్ రూం లో ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానాన్ని పరిశీలకులకు వివరించారు. సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) రెండవ విడత ర్యాండా మైజేషన్ ప్రక్రియ పూర్తి వనపర్తి ఐ.డీ. ఓ.సీ లోని ఎన్. ఐ.సి కేంద్రంలో సాధరణర పరిశీలకులు రుచేష్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేశన్ ప్రక్రియ ను పూర్తి చేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గద్వాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అపూర్వ్ చౌహాన్, డి.ఎస్పీ వెంకట రమణ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీలకుల వెంట ఉన్నారు.

మండుతున్న ఎండల్లో ఉపాధి పనులు

- చాలీచాలని కూలి డబ్బులు ఇస్తున్న ప్రభుత్వం
- పని ప్రాంతాలను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు



పెబ్బేరు : భగభగ మడే ఎండల్లో కూలీలు ఉపాధి పనులు ప్రభుత్వం చాలీచాలని డబ్బులు కూలి డబ్బులు ఇస్తుందని వేసవి అలవెన్సులు చెల్లించడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని గుమ్మడం తండా, చిన్న గుమ్మడం గ్రామాల ఉపాధి పని ప్రదేశాల పర్యటనలో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు శివ, రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు మాట్లాడుతూ ఇంత తీవ్ర ఎండల్లో పనులు చేసినా రైతులు ఇచ్చేంత కూలి పావుల వంతు డబ్బులు కూడా రావడం లేదని, సమ్మర్ అలవెన్స్ లు, పనిముట్ల డబ్బులు రాకుండా తీసేశారని, ఈ డబ్బులు రాకుండా చేసిన వారిని, కూలి రేట్లు పెంచని వారిని మేము కూడా ఢిల్లీ గద్దె మీదికి రాకుండా చేస్తామని ఉపాధి పర్యటన బృందానికి తెలిపారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ, 46 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉపాధి పనులను, కడుపు కాలిన కష్టజీవులు పని చేస్తుంటే, కూలి రేట్లు పెంచకుండా, సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా, పనిముట్లకు డబ్బులు ఇవ్వకుండా, పని చేసిన 15 రోజులలోపు కూలి డబ్బులు ఇవ్వకుండా, కూలీలను కష్టాలపాలు చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన పరిస్థితి ఆసన్నమైందని, ఇలాంటి నియంతలను గద్దె దింపడమే సరైన పరిష్కార మార్గము ఇప్పుడు కూలీల చేతులో ఉన్నదని గుర్తు చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధిలో కూలీ రేట్లు 600కు పెంచాలి, పనిముట్లకు రోజువారీగా 20 రూపాయల చొప్పున ఇవ్వాలి, కరువు పరిస్థితుల మాదిరిగా ఉన్న ఈ సందర్భంగా ఉపాధి కూలీకి కూలీల సంఖ్య పెరుగుతా ఉన్న సందర్భంగా మేట్ల వ్యవస్థను తిరిగి కొనసాగించాలని సమ్మర్ అలవెన్స్ లను ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.

రైతు వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వాన్ని దించాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర ఆచారి



వనపర్తి : ప్రభుత్వం అయినా బిజెపి ప్రభుత్వాన్ని పెద్దదించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర ఆచారి రైతులను కోరారు. వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో గోపాల్పేట వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. మేడే సందర్భంగా వరి కొనుగోలు కేంద్రం దగ్గర రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సుమారు 5 నెలల పాటు కష్టం పడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈరోజు రైతు సంఘం జెండా ఆవిష్కరణ చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలన్నారు. గతంలో రైతులు ఢిల్లీ లో సుమారు 14 నెలల పాటు ఎండనక వాననక చేసిన ఉద్యమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు నష్టం కలిగించే విధంగా ఉంటే ఈ మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ వెనక్కి తీసుకోలేదని విమర్శించారు. కంపెనీ వ్యవసాయం వద్దని, కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టే విధానం వద్దని, రైతులకు స్వామినాథన్ కమిటీ లెక్క గిట్టుబాటు ధర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై హామీ నేటి వరకు స్పందించకుండా ఉన్న కేంద్ర ప్రభుత్వ నికి రేపు జరగబోయే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అదేవిధంగా కార్మికులు కష్టపడి తెచ్చుకున్న మేడేను ప్రతి ఒక్క కార్మికుడు ఈ మేడే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు, వెంకటయ్య, బాలయ్య, నరసింహ, నాగన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

13న వేతన సెలవు మంజూరు : కలెక్టర్



నవతెలంగాణ వనపర్తి : మే 13 న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు/సంస్థలకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన కార్యాలయం/సంస్థకు పోలింగ్ ముందు రోజు అనగా మే, 12న సైతం సెలవు మంజూరు చేయడం జరిగింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఐ .డి ఓ .సి లోనీ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, ఫెసిలిటేశన్ సెంటరుకు వచ్చి ఓటు వేయుటకు ఉద్యోగికి ఒక రోజు ప్రత్యేక ఆకస్మిక సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) మంజూరు చేయడం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ పోలింగ్ రోజున సెల వు మంజూరు చేసేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల ప్రతి ఒక ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసు కోవాలని కోరారు. పోలింగ్ రోజున ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు వనపర్తి లోని ఐ .డి. ఒ సి లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ వేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, దీంతో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ తన ఓటును 8వ తేదీ లోపు ఫెసిలిటేశన్ సెంటర్ కు వచ్చి తన ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఒక రోజు స్పె షల్ క్యాజువల్యూ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

మతతత్వ బీజేపీని ఇంటికి సాగనంపుదాం

- బీఆర్ఎస్‌ను నమ్మి మోసపోయారు...
- చల్లా గెలుపుకోసం కృషి చేయాలి
- ప్రచారంలో ఎమ్మెల్యే జీఎంఆర్



మదనాపురం : మతతత్వ బీజేపీని ఇంటికి సాగనంపుదామని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దత్తుగా గురువారం మదనాపురంతో పాటు అజ్జకోలు,తిర్మలాయపల్లె,నెల్విడి,నర్సింగపురం, కొన్నూర్ ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం అవుతుందన్నారు.బీజేపీ అల్లర్లు సృష్టిస్తూ, ధరలు పెంచుతూ,ఉద్యోగాలను విస్మరిస్తూ పాలనను భ్రష్టు పట్టించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అయితే ఎక్కడ దొరికితే అక్కడ తిని రాష్ట్రాన్ని ప్రజల సంక్షేమాన్ని మరిచిందన్నారు. పథకాలు అంటూ నాయకులు వారి అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ,బీఆర్ఎస్ తీరు వల్ల ప్రజలు విసిగిపోయారని వారి ఆగడాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందడమే కాకుండా ఇందిరమ్మ రాజ్యాన్ని నెలకొల్పడం జరుగుతుందన్నారు.ప్రజల వద్దకు పథకాలను తెచ్చి అభివృద్ధికి శ్రీకారం చుడుతుందని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల సాధనకు కృషి చేస్తానని సూచించారు.అందరూ చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజారిటీతో ఆదరించి గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జగదీష్,ఓబిసి మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, నాయకులు వెంకట్ నారాయణ,నాగన్న యాదవ్,శరత్ రెడ్డి, వాకిట సత్యం, కురుమన్న, హనుమాన్ రావ్,విజయ్,రాజారెడ్డి,తిరుపతి రెడ్డి,గొల్ల శ్రీను,తోకల రవి, మహేందర్ నాయుడు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమసమాజ అభివృద్ధికి దోహదపడాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డీ జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

ఉన్నత విద్యార్థుల ఆలోచన విధానం ఉన్నతంగా ఉండాలని, తమ చదువులు సమసమాజ అభివృద్ధి కోసం దోహదపడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డీ జబ్బార్, జేవివి రాష్ట్ర నాయకులు జితేందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తలగతుల సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించిన గాయత్రి, కళ్యాణీలను శాలువా పూల బొకేలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన దిశగా విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు.ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉపాధి కల్పనతో పాటు సమాజంలో జరుగుతున్న దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ మహేష్, మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం



వనపర్తి రూరల్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం కుమ్మరి వీధిలో వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వీధిలో అనేక సమస్యలు ఉన్నాయని పెన్షన్లు, డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్ల సమస్య ,కరెంటు స్తంభాలు సమస్యలు ఉన్నాయని ఎంపీ ఎన్నికల తర్వాత ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గత ప్రభుత్వం ఈ పరిస్థితులను ఏమీ పట్టించుకోలేదని ప్రజల బాగోగులను గాలికి వదిలేసారని ఆయన అన్నారు త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని భారి మెజార్టీతో గెలిపించి వనపర్తి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు ఆయన వెంట పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ కోఆప్షన్ మెంబర్స్ మాజీ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు మహిళా నాయకులు మత్స్యకార నాయకులు సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రాజపేట, పెద్దతండాలో బీ.ఆర్.ఎస్ ప్రచారం



వనపర్తి : వనపర్తి మండలంలోని రాజపేట, పెద్ద తండాలో బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసినా అభివృద్ధి తప్ప, కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఆనవాళ్లు ఏ గ్రామంలోనూ కనిపించడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు రూ.4000 భృతి ఇవ్వడం లేదన్నారు. వికలాంగులకు రూ.6000 పింఛన్ ఇవ్వడం లేదన్నారు. వరి ధాన్యం కొన డం లేదన్నారు. రూ.500 బోనస్ వస్తలేదన్నారు. అత్తకు ఆసరా రూ.4000, కోడలికి రూ.2500 సౌభాగ్య లక్ష్మి ఇవ్వలేదన్నారు. చదువుకున్న పిల్లలకు లిస్కూటీలు ఇవ్వడం లేదన్నారు. మెగా డీఎస్సీ వేయలేదన్నారు. నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి చుక్కలు చూపిస్తున్నాడని తెలిపారు. కెసిఆర్ గతంలోఇచ్చిన ఉద్యోగాలను అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి నేను ఇచ్చిన ఉద్యోగాలు అంటూ అబద్ధాలు చెప్పిన దగా కోర్ రేవంత్ అన్నారు.ప్రజలకు మొత్తం అర్థమైందన్నారు. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి తెలంగాణ ప్రజలందరూ కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో తిరగడానికి కాంగ్రెస్ నాయకులకు మొకం లేదన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ఎంపీగా గెలిపించడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ నాటకాలు ఇక చెల్లవన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ మాధవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, పెద్ద తాండ సర్పంచ్ జయరాం నాయక్, చందు నాయక్, రాజు, చిట్యాల రాము, మహేశ్వర్ రెడ్డి చందాపూర్ కురుమూర్తి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com



కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తాడూరు మండలం, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ తాడూరు మండల పార్టీ అధ్యక్షులు యర రమేష్ వారి ఆధ్వర్యంలో తాడూరు గ్రామం నుండి వందలాదిగా వెళ్లి ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి సమక్షంలో, వందల సంఖ్యగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే లక్ష్యంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరామని యువత, దేశం బాగుపడాలన్న, పేద బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తేనే దేశం బాగుపడుతుందనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. అనంతరం యార, రమేష్‌ని హక్కున్న చేర్చుకుని మల్లు రవి, దామోదర్ రెడ్డి పార్టీకి సేవలందించాలని వారి సహృదయంతో పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా మల్లు రవి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని తాడూరు టౌన్ కాంగ్రెస్ పార్టీలో కలిసిన యువనాయకుల కుతూహలంతో యువ నాయకులు తెలిపారు.

పెద్ద ఈదన్న భౌతికకాయానికి మంత్రి నివాళులు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని చుక్కయిపల్లి గ్రామానికి చెందిన కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పస్పుల నరసింహ తండ్రి పెద్ద ఈదన్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్ద ఈదన్న భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించి పస్పుల నరసింహను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన 50మంది బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో మెరిసిన కేకే.రెడ్డి విద్యార్థులు



K.VarshithReddy	A.Saicharan	K.Varshitha	R.Sahithi	G.Ashwanth	M.Teja
BPC	MPC	BPC	MPC	MPC	MPC
TSWRS/IC(B)	TSWRS/IC(B)	DR.BRACSWEIC(G)	TSWRS/IC(G)	TSWRS/IC(B)	TTWR(B)
JP.Nagar	HayathNagar	Khammam	Kammadanam	JP.Nagar	Miryalaguda

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన కేకే.రెడ్డి పాఠశాల విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి గురుకుల జూనియర్ కళాశాలలలో 6 సీట్లు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి, అకాడమిక్ అడ్వైజర్ కే.రఘురాం రెడ్డిలు గురువారం తెలిపారు. సీట్లు పొందిన కే.వర్షిత్ రెడ్డి, ఏ.సాయి చరణ్, కే.వర్షిత, ఆర్.సాహితి, జి.అశ్వంత్, ఎం.తేజ విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపాల్ బాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ క్రీడా సాధికార సంస్థ షార్ప్ మరియు జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ వారి ఆదేశానుసారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లాలోని 10 గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను వ్యాయామ ఉపాధ్యాయులు పీడీ లేదా పీఈటి మరియు సీనియర్ క్రీడా నచ్చే నిర్వహించబడుచున్నది ఇట్టి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించుటకు క్రీడా సామాగ్రిని జిల్లా కలెక్టర్ పరిపాలనాధికారి అయిన చంద్రశేఖర్ అందజేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పి సీతారాంజే అమరేశ్వర్ రావు ఎం కృష్ణయ్య మరియు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు ఆయన టీ కుమారస్వామి సి కురుమయ్య రామకృష్ణ మల్లేష్ సురేష్లు పాల్గొన్నారు

తెలంగాణ వ్య.కా.సం. నూతన కమిటీ ఎంపిక

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని భావాయిపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతనంగా ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా బొక్కలయ్య, కార్యదర్శిగా జయమ్మ, ఉపాధ్యక్షులుగా బుడ్డయ్య, చెన్నమ్మ, సహాయ కార్యదర్శిగా సుగుణమ్మ, మాధవి, పెద్ద ఎల్లమ్మ, కోశాధికారిగా పద్మ వీరితో పాటుగా కమిటీ సభ్యులు స్వామి, శంకర్, చిన్న శేషయ్య, ఎల్లయ్య, అలిమ బేగం తో కలిపి 13 మంది సభ్యులను నూతన కమిటీకి ఎంపిక చేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ తెలిపారు. అదే విధంగా ఉపాధి హామీ కార్మికులను సందర్శించి ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటుగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆది భాస్కర్ ఉన్నారు.



ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - బిజినేపల్లి

మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంగనూరులో ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు లట్టుపల్లి ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ మేఘనా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వేసవి తాపాన్ని తట్టుకొనుటకు ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. తాగునీరు పెద్దలు కనీసం 15 నుంచి 17 గ్లాసులు తాగాలన్నారు. చిన్నారులు 9 నుంచి 11 గ్లాసుల తాగునీరు ప్రతిరోజు తీసుకోవాలన్నారు. నిత్య కూలీలు మధ్యాహ్నం 11.30గంటల లోపు పనులు ముగించుకోని ఇంటికి చేరుకోవాలన్నారు. శిబిరంలో 56మంది రోగులను పరీక్షించగా అందులో దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను, చర్మవ్యాధిగ్రస్తులను, అలర్జీ రోగులను పరీక్షించి, చికిత్స మందులు అందజేసినట్లు తెలిపారు. శిబిరంలో ప్రతి ఒక్కరికి సాధారణ బీపీ, షుగర్ రక్తపరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ దివ్య ఆరోగ్య కార్యకర్త టీ.యాదగిరి, ఆశా కార్యకర్తలు బాలమణి, అనిత, నాగమ్మ, గ్రామస్తులు, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎం యంత్రాల నిర్వహణ

- ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనంగా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం)ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ గురువారం జిల్లాలో పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరుగు తున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ప్రక్రియను ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్, సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీలతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఈసీఐఎల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 19మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు, రెండు బ్యాలెట్ యూనిట్‌ల అవసరం వున్నందున, అదనపు ఈవీఎంలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు అదనంగా బ్యాలెట్ యూనిట్స్ 1300 వచ్చాయని, వాటికీ మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండు రోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ఎల్‌సి ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తూచ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ సీతరామారావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలో మల్లురవి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మంత్రి జూపల్లి కృష్ణా రావు





నవతెలంగాణ - ఉప్పునుంతల

పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని గురువారం పెనిమెళ్ళ, గువ్వలోనిపల్లి, లత్తిపూర్, ఈరాట్వానిపల్లి, వెల్టూరు, అయ్యవారిపల్లి, పిరాట్వానిపల్లి, రాయిచెడ్, కొరటికల్, తిప్పాపూర్ గ్రామాల్లో విస్తృత ప్రచారంలో రాష్ట్ర మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణా రావు, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో మల్లు రవి గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటికి ప్రతి గ్రామానికి వెళ్లి ప్రచారం చెయ్యాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు ఓటు వేస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, అదేవిధంగా 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అభివృద్ధి ఒరిగింది ఏమిలేదని గుర్తు చేశారు.కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని ఏకైక లక్ష్యంతో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపుతోనే రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు ఈ యొక్క అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ ప్రకటించిన ప్రతిష్టాత్మక మేనిఫెస్టో ఐదు న్యాయ అంశాలు, తెలంగాణ ప్రభుత్వం ఆరుగ్యారంటీల పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు విశితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు అండగా నిలవాలి

- ఆర్యవైశ్యుల సమ్మేళనంలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-కందనూలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యులు అండగా నిలవాలని ఎల్లవేళలా వారికి అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు బ్లాంకెట్ హాలులో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తూ అందరికీ మాట్లాడే స్వేచ్ఛ జీవించే హక్కుతో పాటు వ్యాపార హక్కులు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యలు అండగా నిలవాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికలలో ఆర్యవైశ్యులు అండగా నిలవడం వల్లే డాక్టర్ రాజేష్ రెడ్డి విజయం సాధించారని, అదేవిధంగా మల్లురవి విజయానికి కూడా ఆర్య వైశ్యులు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ మల్లు రవి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొంది రాజకీయాలలో 30 సంవత్సరాలకు పైగా కొనసాగుతూ సేవలు అందిస్తున్నారని అయోధ్య రామ మందిరం అందరికీ ఆదర్శమేనని దానిని సాకుగా చూపి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలన్నారు. రాజకీయాలలో కుల మతాల వల్ల అభివృద్ధి జరగదని విద్వేషాలు వస్తాయన్నారు. ప్రజాస్వామ్యం కూడా కావాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభావం లేదని, బీఆర్ఎస్ కూడా కుటుంబానికి పరిమితం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో వందలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలిస్తే దినసరి కూలీ పెరుగుతుంది

- డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ - ఊరుకొండ

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి కూలీలకు దినసరి కూలి రూ.400 పెంచుతుందని.. కూలి దినాలు 100 నుండి 150 రోజులకు పెంచుతుందని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీలు పని చేస్తే స్థలానికి చేరుకొని ఉపాధి కూలీలకు చల్లని తాగునీరు, శీతల పానీయాలు అందజేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందు రెడ్డిని గెలిపించి ఈ పథకం తీసుకువచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, మండల ఇన్చార్జ్ విష్ణు, ఊరుకొండ, ముచ్చర్లపల్లి ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ఊరుకొండ టౌన్ ప్రెసిడెంట్ అరిఫ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంఠం విజేయ్, టీజేఏసీ జడ్చర్ల ఇంచార్జీ అలకుంట వెంకటేష్, సంతోష్, రఫిక్, గణేష్, దయాకర్, చందు, విజేందర్, పోలే భాస్కర్, బేగరి భాస్కర్, శంకర్, బంగారయ్య, శంకర్, చిరు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఇప్పపహాడ్‌లో ప్రచారం..

బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని.. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రజల వద్దకు కాంగ్రెస్ పథకాలను తీసుకెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దుబ్బ మల్లేష్, మాజీ సర్పంచ్ వనజ, బాలస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మన్నపల్లిలో ఈగల బెడద..

- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- గ్రామ సమీపంలో కోళ్ల ఫారాలు కారణమంటున్న ప్రజలు



నవతెలంగాణ - ఊరుకొండ

తిమ్మన్నపల్లిలో ఈగల బెడద ఎక్కువైందని.. ఈగల కారణంగా గ్రామానికి చెందిన ఎంతోమంది రోగాల బారిన పడుతున్నారని స్థానిక నాయకులు పాతర్ల రాజు, జగదీష్, శ్యామ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మనపల్లి గ్రామ సమీపంలో గల కోళ్ల ఫారాల వల్ల పెద్ద ఈగలు ఊరు నిండా నిండుకున్నాయని వీటివల్ల తిండి కూడా సరిగా తినడం లేదని వారు వాపోతున్నారు.

ఈగల బెడద వల్ల ఇబ్బందులు పడుతున్నామని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సంబదిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న పెద్ద ఈగల బెడదను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



కూలీలకు దాహం తీర్చిన మండల యువ నాయకులు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నేలో గ్రామానికి చెందిన యువ నాయకులు ఫారెస్ట్ అడవిలోని ఎర్రగుంటలో ఉండు మట్టిని తొలగిస్తున్న ఉపాధి హామీ కూలీలకు గురువారం మండల యువ నాయకులు దస్తగిరి యాదవ్ ఫిల్టర్ వాటర్ అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వందరోజుల పని కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మారేడు మాన్ దిన్నే గ్రామ ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బకు గురికాకుండా ఈ ప్రమాదం నుంచి కూలీలకు చల్లటి నీరు అందించినట్లు తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ కూలీలందరికీ ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసు కుంటున్నామని ఎండలకు గురికాకుండా ఉదయం తొందరగా వచ్చి తమ పనులు ముగించుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు. దస్తగిరిల మండలంలో జరిగే ఉపాధి కూలీలకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని ఆయన మండల యువకులకు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, పి.శేఖర్, వెంకటస్వామి, వెంకటయ్య, లాలి, చిట్టి, సుభద్రమ్మ లక్ష్మీ దేవమ్మ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు వేశారు.. వంతెనమార్చారు..

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.. అధికారుల నిర్లక్ష్యమా
- ఇబ్బందుల్లో వాహనదారులు



నవతెలంగాణ-బాలానగర్

ఎంతో గుంతల మయంగా ఉన్న ఉడిత్యాల బీటీరోడ్డు పగిలిపోవటంతో తెలంగాణ ప్రభుత్వం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాలానగర్ జాతీయ రహదారి నుండి వీరన్నపల్లి తండా వరకు రూ.11 కోట్ల 50 లక్షల విలువ చేసే వంతెన బీటి రోడ్డును మంజూరు చేశారు. కాంట్రాక్టర్ బీటి రోడ్డు వేశారు. వంతెన, కల్వర్టులు మరిచారు. అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు బాలానగర్ జాతీయ రహదారి నుండి ఉడిత్యాల వరకు డబల్ రోడ్డును మంజూరు చేశారు. కాంట్రాక్టర్ ట్రైబల్ పాఠశాల వద్ద పైపులు వేయ కుండా రోడ్డు తొవ్వి వదిలేశారు. ముద్దాయి చెరువు వద్ద వంతెన నిర్మించకుండా వదిలివేయడంతో భారీ వాహనదారులు ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. వాయు కాలుష్యం దుమ్ము ధూళి రావటంతో ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బిల్లు తీసుకున్నారు. రోడ్డు బిల్లు తీసుకున్నారు. కాంట్రాక్టర్ పరారైనట్లు ప్రయాణికులు అంటున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నర్వ శివంత్ రెడ్డి



నర్వ : జాతీయ వియోగదరుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ శివంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకొని పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా శివంత్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి గెలుపునకు సహాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి బ్రహ్మరథం పట్టడం జరుగుతుందన్నారు.

పోలింగ్ సమయం పొడిగింపు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సమయాన్ని పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి బీ.ఎం. సంతోష్ గురువారం ఒక పకటనలో తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పౌరులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పోలింగ్ సమయాన్ని ఇంతకుముందు ఉదయం 7:00 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటే, ప్రస్తుతం దీనిని ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు పొడిగించి పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ప్రయోగాల ద్వారా .. పంటల దిగుబడి అంచనా

- ముఖ్య ప్రణాళిక అధికారి జీ. జీవరత్నం



నారాయణపేటటౌన్ : ప్రయోగాల ద్వారా పంటల దిగుబడి అంచనా వేయడం జరుగుతున్నదని ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) గరీమనరుల ఆధ్వర్యంలో వరి పంటపై పంట కోత ప్రయోగాలను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని గత్ప గ్రామంలో సర్వేనెంబర్ 64/5 లోని బి. చిన్న హన్మంతు తండ్రి ఆశప్ప పంట పొలంలో నిర్వహించారు. ఈ పంట కోత ప్రయోగానికి ముఖ్య ప్రణాళిక అధికారి జి. జీవరత్నం హాజరై పర్యవేక్షించారు. పంట పొలంలో ఎంపిక చేసిన భూ భాగంలో వరి పంటను యాదృచ్ఛికంగా 5 మీటర్ల పొడవు 5 మీటర్ల వెడల్పుతో 25 చదరపు మీటర్లలో వరి పంట దిగుబడి అంచనాకు పంట కోత ప్రయోగం నిర్వహిం చినట్లు తెలిపారు. రైతు దొడ్డు రకానికి చెందిన 1010 వరి విత్తనాలను ప్రైవేటుగా కొని వాడినట్లు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) గరీమ నరుల అధికారులతో మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల ప్రాముఖ్యతను తెలుసుకొన్నారు. పంటకోత ప్రయోగాలను చేపట్టడం ద్వారా వివిధ పంటల దిగుబడులను అంచనా వేయవచ్చున్నారు. రైతులు పంటల బీమా చేసుకున్నట్లు అయితే పంట దిగుబడి నష్టపో యినప్పుడు రైతులకు పంట నష్టాన్ని పంట బీమా ద్వారా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య ప్రణాళిక అధికారి జి. జీవరత్నం మాట్లా డుతూ రైతులు పంట దిగుబడి అంచనా ప్రయోగంలో నిర్వహించేందుకు వచ్చిన ప్రాథమిక కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు సహకరించాలని, పంటలకు వినియోగించిన నీటి వనరులు, విత్తనాలు, సేంద్రియ, రసాయనిక ఎరువులు, సస్యరక్షణకై వినియోగించిన మందులు తదితర సమాచారం అన్ని వివరాలు సరిగ్గా తెలియజేయాలని రైతులకు వివరి ంచారు. పంటకు ఖర్చు చేసిన వివరాలు, పంట వినియోగ వివరాలను రైతులను అడిగి తెలుసుకుని పంట దిగుబడి అంచనా ప్రయోగాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ బీ. నర్సిములు, ఎంపీఎస్ఓ యాగంటి, నసీరుద్దీన్, ఏఈఓ అజయ్ తదిత రులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



మక్తల్ : డ్రె గన్ షోటో ఖాన్ కరాటే - డు - స్పోర్ట్స్ మక్తల్ వారి విద్యార్థులు ఈ నెల 1వ తారీఖున వనపర్తిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు క్రీడా స్ఫూర్తిని కనబరిచి బంగారు వెండి పథకాలను సాధించారు. ప్రతీక, శంకర్ బంగారు పతకం, మాయ వెండి పతకం సాధించారు. వీరిని మక్తల్‌లో ప్రశంసా పత్రాలు , మెడల్స్‌తో ఘనంగా సన్మానించారు. కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ కరాటే నేటి కాలంలో చాలా అవసరం, ఈ కరాటే స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్‌లో ఉండడం మన అదృష్టమని అన్నారు. కరాటే నేర్చుకోవడం తో సమాజంలో క్రమశిక్షణ, గౌరవం, శరీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, రేడియంట్ పాఠశాల డైరెక్టర్ అంజిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, టోర్నమెంట్ ఇన్‌చార్జ్ ఎండీ సలీం, కే. అంజన్న ప్రసాద్, బ్లాక్ బెల్ట్స్ ప్రతీక,అన్సారి, ధరణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

కళలలో ప్రావీణ్యం సంపాదించాలి

- డీఈఓ ఎండీ అబ్దుల్ ఘనీ



నారాయణపేటటౌన్ : విద్యార్థులు చదువుతోపాటు కళలలో ప్రావీణ్యాన్ని సంపాధించుకోవాలని డీఈఓ ఎండీ అబ్దుల్ ఘనీ అన్నారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో చక్కటి ప్రతిభ చాటి 10 జీపీఏ సాధించిన బాలకేంద్రం చిన్నారులను గురువారం అభినందించారు. అక్షర (సీతార్) ఉజ్వల్ (చిత్ర లేఖనం) ప్రసన్న (చిత్ర లేఖనం)లకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలను చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక అంశాలు నేర్చుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బాల కేంద్రానికి చిన్నా రులు హాజరై వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. బాలకేంద్రంలో 41రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుంచి 7గంటల వరకు గాత్రం, నృత్యం, సీతార్ , తబల, చిత్ర లేఖనం తదితర కళలు నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంక టయ్య, బాలకేంద్ర సూపరిం టెండెంట్ మహిపాల్ రెడ్డి, సంగ నర్సింలు, విద్యార్థులతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్ల) రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మే, 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి ఐ.డీ.ఓ.సీ లోని ఎన్. ఐ.సీ కేంద్రంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సమక్షంలో రెండవ విడత రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీ ఎం అయ్యప్ప రెడ్డి, ఈ -డీఎం శివ పాల్గొన్నారు.

పారదర్శకంగా విధులు నిర్వహించాలి

- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్



నారాయణపేటటౌన్ : లోక్‌సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీ.సీలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని సూచించారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జరగాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సీ, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని అన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం.. మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, తదితర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవీఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని చెప్పారు. సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలి పారు. శాంతియుత వాతావరణం ఈ ఎన్నికలను నిర్వహిం చేందుకు అన్ని చర్యలుతీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లాని గెలిపించుకుందాం

- మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. రాఘవేందర్



మరికల్ :కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించుకుందాం అని మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ రాఘవేందర్ అన్నారు. గురువారం మరికల్ మండలంలోని పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా మరికల్ మండలం 248 బూతులో మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ రాఘవేందర్, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం ప్రత్యేకంగా కురువ గిరి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో చల్ల వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలువాలని పూజలు నిర్వహించి, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉందని, మన పనులు మనం చేసుకుందాం, మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం, ఇండ్లు లేని వాళ్లకు ఇండ్లు, పింఛన్లు, మన మండలానికి డిగ్రీ కాలే జ్, ఇంటర్ కాలేజ్ మంజూరు చేయించుకుని మండ లాన్ని అభివృద్ధి చేసుకుం దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఇంట ింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కస్బే నాగరాజు, యూత్ ఉపా ధ్యక్షులు మహేష్, కటేప్ప, భూ సంరక్షణ కమిటీ సభ్యులు బసాయపల్లి మల్లేష్, గౌడ ప్ప వాళ్ల వెంకటేష్, జోగు మల్లయ్య, లంకాల అం జి, జోగు చంద్రప్ప, బొండల మల్లేష్ , సీ. మల్లేశం,మహేందర్,బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



తీలేరులో కాంగ్రెస్ ప్రచారం..

మండలకేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, జిల్లా ఇన్‌చార్జీ శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తీలేరు గ్రామ మాజీ సర్పంచ్ రేవతమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుందా మని అన్నారు. జిల్లా, మండలం, గ్రామాలు, అభి వృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి గుర్తు చేతి గుర్తు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, తిమ్మారెడ్డి, శివరాములు, బజరప్ప, పటేల్ శ్రీనివాసులు, ప్రభాకర్, తీలేర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ధరూర్ : ఎం.పీ అభ్యర్థి మల్లు రవి, జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధరూర్ మండలం నెట్టెంపాడు, గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, నాగర్‌కర్నూల్ ఎం.పీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌తోనే మార్పు జరుగుతుందని కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాది లక్ష సహాయం తదితర సంక్షేమ పథకాలతో అభివృద్ధి జరుగుతుందని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటి దివ్య వాణి, మాచర్ల వెంకటస్వామి గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖరరెడ్డి, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, జగదీష్, వెంకట్రాములు, మల్లేష్, శ్యాం, నర్సింహ రెడ్డి, గోవింద్, జగదీష్, ఉల్లిగప్ప,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

కాంగ్రెస్‌తోనే దివ్యాంగులకు న్యాయం

- వికలాంగుల విభాగం నారాయణపేట జిల్లా పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జీ బిజ్వార్ నగేష్‌గౌడ్



ఊట్కూర్ : దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నారాయణపేట జిల్లా పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి బిజ్వా ర్ నాగేష్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని ఆసలోనిపల్లి , ఎడివెళ్లి , మల్లెపల్లి , నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పేద ప్రజ లకు దివ్యాంగులకు అండగా నిలిచిన పార్టీ ఉందంటే అది ఒక కాంగ్రెస్ మాత్ర మేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో వికలా ంగులకు ఐదుశాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.దీంతోపాటుగా 2016 హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేస్తా మ న్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే రేవంత్ రెడ్డి స ర్కారు దివ్యాంగులకు రూ.6000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . పలు సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై కూడా స్పష్టంగా తెలియజేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ య్య, గంగప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

- బీఎస్పీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బసిరెడ్డి సంతోష్‌రెడ్డి



మరికల్ : నారాయణపేట జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని బీఎస్పీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపించారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన బీజేపీ నాయ కులు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు ఒకే తానులో ముక్కలని ఘాటుగా విమర్శించారు. స్వార్థ రాజకీయాల కోసం రెండు పార్టీలు ప్రజల్ని మభ్యపెట్టే పనిలో ఉన్నాయని, ఈ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.రెండు పార్టీల నాయకుల రాజకీయ ప్రయోజనాల కోసం బహుజన ప్రజల్ని మోసం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాజ్యాంగ రక్షణ బీఎస్పీ తోనే సాధ్యమని, రాజ్యాంగ వ్యతిరేక పార్టీలను ఓడించి బీఎస్పీ అభ్యర్థీ గెలుపు కోసం బహుజనులంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇన్‌చార్జీ పాలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

గిరక బండ్ల పోటీలు ప్రారంభం



గట్టు : దిగంబరస్వామి జాతర సందర్భంగా మండలంలోని బలిగేరా గ్రామంలో గిరక బండ్ల పోటీలను గట్టు మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు గురు వారం ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, చిన్న హనుమంతు రెడ్డి, బాసు నాయుడు, బాసు గోపాల్, నాయుడు, గుడిసె తిమప్ప, రాజు, లోకేష్, బాసు నరసింహులు, బాసు వీరేష్, గ్రామ యువ కులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సింహాల పరుగు పందెం పోటీలు

దిగంబర స్వామి జాతర సందర్భంగా మండలంలోని బల్గేర గ్రామంలో గ్రామ సింహాల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. గెలుపొ ందిన గ్రామ సింహల యజమానులకు బహుమతి ప్రదానం చేశారు. మొదటి బహుమతి మందాపురం ఎల్లప్పకు రూ.10000లు, రెండవ బహుమతి ఐజ గోవిందుకు రూ.5000లు,మూడవ బహుమతి బల్గేరా నరసయ్యకు రూ.3000లు, నాల్గవ బహు మతివడ్డే వెంకటేష్‌కు రూ.1000 లను అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాసు హను మంతు నాయుడు, బాసు గోపాల్, జ్ఞానేశ్వర్, బాసు నర్సిములు, కుక్కల మల్లయ్య, లక్ష్మన్న, నరసయ్య గాళ్ల నర్సింలు, డీఆర్‌వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ....

- ఇద్దరికీ తీవ్రగాయాలు



నవ తెలంగాణ నర్వ

రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలైన ఘటన నర్వ మండల పరిది లోని రాయి కోడ్ గ్రామము లో చోటుచేసుకుంది.దీనికి సంబంధించిన దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నర్వ మండల పరిధిలోని జక్కన్న పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి రాయికోడు నుండి నర్వ కు వెళుతుండగా రాయికోడు గ్రామం లోని ఓ కోళ్ల ఫామ్ లో పని చేస్తున్న వ్యక్తి నర్వ నుండి రాయికోడు గ్రామానికి వస్తుండగా గురువారం రాత్రి స్థానిక ఉప్పరి తిరుమలేశు మామిడి తోట దగ్గర బలంగా ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డాడు.అపస్మారక స్థితిలో ఉన్న జక్కన్న పల్లి వ్యక్తిని రాయికోడ్ గ్రామస్థులు స్థానిక నర్వ పీసీహెచ్‌సీ కి చికిత్స నిమిత్తం ప్రైవేటు వెహికిల్ లో పంపించారు.

చల్లా వంశీ చంద్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

నవతెలంగాణ- అమరచింత

మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీ చంద్ రెడ్డికి మద్దతుగా మంగళవారం అమరచింత మండల పరిధిలోని ధర్మాపూర్ లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందు రెడ్డి నీ తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ నాయకులు అంజనేయులు, బ్రహ్మయ్య,, మహేష్, శివ, శీను తదితరులు పాల్గొన్నారు.

5న భారీ బహిరంగ సభ

- కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, సీఎంరేవంత్ రెడ్డి రాక
- బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ సంపత్‌కుమార్



ఇటిక్యాల : నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఈ నెల 5న భారీ బహిరంగ సభ, జాతీయ నాయకులు రాకకు ముస్తాబ్ అవుతున్న సభ ప్రాంగణం. సభ స్థల ప్రాంగణ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ పర్యవేక్షణలో గత బుధవారం నుంచి పనులు ప్రారంభించారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎస్సీ రిజర్వుడు కావడంతో అలంపూరు, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్ నియోజక వర్గాల నుంచి భారీ జన సమీకరణ చేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. గురువారం నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ ఎస్ కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎ సంపత్ కుమార్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడిందని, కేంద్రంలో జరగబోయే ఎన్నికలలో పార్లమెంట్ సీట్లు మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దృఢమైన నమ్మకం ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. ఈ నెల 5న ఎర్రవలిలోజరగబోయే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు కార్గే, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజం వుతు న్నట్లు తెలిపారు. ఈ సభకు 75 వేల నుంచి లక్ష మంది వరకు జన సమీకరణ చేసేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. జాతీయ నాయకులు మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్రప్రభుత్వం ఏర్పాటైన అనంతరం వెంటనే అమలు చేసేందుకు మరికొన్ని సంక్షేమ పథకాలపై ప్రజలకు ఈ సభ నుండే హామీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఐదు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. ఆరో గ్యారెంటీ, రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఎన్నికల అనంతరం ఆగస్టు నెలలో రుణమాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే తెలిపారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందన్నారు. ఐదున జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు నాలుగు నియోజకవర్గాల నుంచి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జోగుల రవి, మాణిక్య రెడ్డి, నీల శ్రీనివాసులు, సిరాజ్, ఇలియాజ్, మద్దిలేటి యాదవ్, వెంకటేష్ యాదవ్, మధు నాయుడు, ఉమాపతి నాయుడు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతలు

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోఉష్ణోగ్రతలు పెరిగాయని, ప్రజలు బయటకు రావొద్దు అని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా చేయవలసినవి, చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హీట్ వేవ్ పరిస్థితులు శారీరక ఒత్తిడికి కారణమవుతాయని, ఇది మరణానికి దారితీయవచ్చని, హీట్ వేవ్ సమయంలో ప్రభావాన్ని తగ్గించడానికి, హీట్ స్ట్రోక్ కారణంగా తీవ్రమైన అనారోగ్యం లేదా మరణాన్ని నివారించడానికి, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12.00 నుంచి 3.00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలని, తగినంత నీరు తాగాలని, వీలైనంత తరచుగా, దాహం లేకపోయినా నీళు తాగాలని, తేలికైన, లేత రంగు, వదులుగా పోరస్ కాటన్ దుస్తులను ధరించాలన్నారు. రక్షణకు కళ్లజోడు ఉపయోగించాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు/టోపీ, బూట్లు లేదా చప్పల్స్ ధరించాలి, బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయట పని చేయడం మానుకోవాలన్నారు. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ ,కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోవాలని, మసాలాలు కలిగిన ఆహారాన్ని తినకూడదన్నారు. బయట పని చేస్తుంటే, టోపీ లేదా గొడుగు ఉపయోగించాలన్నారు. తల, మెడ, ముఖం తదితర అవయవాలపై తడి గుడ్డను ఉపయోగించాలన్నారు. ప్రతి ఆశా, ఆరోగ్య కార్యకర్త ఇంటింటికీ తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలని సూచించారు. ఓ ఆర్ ఎస్, లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మ నీరు, మజ్జిగ తదితర వాటితో పాటు ఇంట్లో తయారుచేసిన పానీయాలు వాడితే శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయన్నారు. ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించుకోవాలన్నారు.

వడదెబ్బకు చిట్కాలు ..

వ్యక్తిని చల్లని ప్రదేశంలో, నీడ కింద పడుకోబెట్టాలి. తడి గుడ్డతో ఆమెను/అతన్ని తుడవండి/కోల్డ్ బాత్ చేయాలి. శరీరం పై, తలపై సాధారణ ఉష్ణోగ్రత నీటిని పోయాలి. వ్యక్తికి ఓఆర్ ఎస్ తాగడానికి లేదా నిమ్మ సర్బత్/తోరణి లేదా శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఉపయోగపడే ఏదైనా ద్రవ పదార్థాలు ఇవ్వాలి. వ్యక్తిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలి. వడదెబ్బకు గురైన వ్యక్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయడానికి 108 అంబులెన్స్‌ను ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ టీ. మాధుర్య , డాక్టర్ రాధిక, డీపీహెచ్‌ఎన్‌ఓ. వరలక్ష్మి , అర్బన్ సెంటర్లు సూపర్వైజర్లు,ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు ఒకపూట సెలవు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒక పూట సెలవు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు.. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఒక్క గద్వాల పట్టణ మున్సిపాలిటీ లో మాత్రమే పారిశుద్ధ్య విభాగంలో 160 మందికి పైగా కార్మికుల పనిచేస్తున్నారని, వీరికి ప్రస్తుతం ఆదివారం ఒక పూట గురువారం ఒక పూట మాత్రమే సెలవు ఇస్తున్నారని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పని చేయించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇదే విషయమై గతంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని అన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత రోజువారీగా 44 డిగ్రీలు పైగానే నమోదవుతున్నదని, దీంతో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరే ఎండలు తీవ్రంగా ఉన్నాయని, వడ గాలులు అధికంగా ఉన్నందున ప్రజలు నిర్ణీత సమయాలలోనే బయటకు రావాలని పేర్కొన్నట్లు తెలిపారు. పారిశుద్ధ కార్మికులు నిరంతరం ఎండలోనే పనిచేస్తున్నారని, పారిశుద్ధ కార్మికులకు సైతం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందే విధంగా ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పని చేయించుకొని మిగతా సమయం సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికులు ఎండల తీవ్రతను తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురవుతూ తరచూ ఆసుపత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.తక్షణమే పారిశుద్ధ్య కార్మికులకు ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనిచేయించి మిగతా సగం దినం సెలవు రోజుగా ప్రకటించాలని కోరారు. జిల్లాలోని మిగతా మూడు మున్సిపాలిటీలో కూడా ఇదే రకమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి యూనియన్ పట్టణ అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ గొంతు నొక్కితే లక్షలాది గొంతుకలై ప్రశ్నిస్తాం

- నలబై ఎనిమిది గంటలు నిషేధిస్తే..
- నలుదిక్కులు పిక్కటిల్లేలా ప్రచారం చేస్తాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ గొంతు నొక్కితే లక్షలాది గొంతుకలై ప్రశ్నిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరంగాపూర్లో కార్యకర్తల లో ఉత్సాహం నింపుతూ ప్రజల తో మమేకమై ఎన్నికల ప్రచారంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కే.సీ.ఆర్ రోడ్ షోలకు వస్తున్న జనాన్ని చూసి రేవంత్ రెడ్డి.మోడీకి కండ్లు మండుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కల్లి బొల్లి మాటలు చెప్తూ ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారన్నారు. జానంపేట గ్రామంలో వాకిటి పెద్ద కుర్మన్న ఆరోగ్యం బాగాలేకపోతే ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల్ ఇంచార్జ్ వాకిటి శ్రీధర్, ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, సింగల్ విండో చైర్మెన్ జగన్నాథం నాయుడు, మండల్ ప్రెసిడంట్ ఆర్. వెంకటేష్, సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, గౌడ నాయక్, మాదవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అంజి, రాజవర్ధన్, సుదర్శన్ రెడ్డి, జలీల్, బక్కన్న జగతి సత్యం అర్జున్ మిగతా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

అమరచింత:: అమరచింత పురపాలక 9వ వార్డు కౌన్సిలర్ ఎం. రాజశేఖర్ రెడ్డి గురువారం అమరచింతలో టీపీసీసీ కల్లుగీత సెల్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి బీఆర్ఎస్ కౌన్సిలర్ గా కొనసాగుతూ పురపాలకలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా ఉన్నందులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల నే ఆ కౌన్సిలర్ ను పార్టీ నుంచి బహిష్కరణ చేశారు. కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలను వెంటబెట్టుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీపిసిసి కల్లుగీత సెల్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి ఆహ్వానించారు.బిజెపి నాయకులు మరెడీ ప్రకాష్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు ఎస్ కే రవి, బండల బాబు, కళ్యాణ్, రాజు తదితరులు కాంగ్రెస్లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, పోసిరి గారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.





ఆత్మకూర్ : ఆత్మకూరు మండల పరిధిలోని తూం పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోనికి స్వాగతించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తూంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి కాంత్ రెడ్డి, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి లో చేపట్టిన చేరికల కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి సమక్షంలో పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ కాంగ్రెస్కు చేరారు జిల్లా గణపురం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఎం రమేష్, ఖిల్లా గణపురం సింగిల్ విండో డైరెక్టర్ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాని కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ చంగమయ్యపల్లి గ్రామ నాయకులు బాలరాజ్ చంద్రు ,యాదగిరి, ఇలేందర్, మల్లేష్, రాములు ,శ్రీశైలం ,అంజీ తదితరులు పాల్గొన్నారు

మచ్చలేని నాయకుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి

- ఎంపిగా గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ -మదనాపురం

బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఎంపీగా కొనసాగుతున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మచ్చలేని నాయకుడిగా నడిచారని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం నాడు మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.గత ఐదెండ్లుగా మన్నె శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటులో తెలంగాణ తరపున గళమెత్తి మహబూబ్ నగర్ పార్లమెంటు పరిది అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు.అనేక నిధులను తీసుకువచ్చి అభివృద్ధి గావించారన్నారు.బిజేపి నరేంద్ర మోడి ప్రజా పాలనను భ్రష్టు పట్టించిందన్నారు.420హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయలేక సతమతమౌతుందన్నారు. పథకాల అమలు,ప్రజల అభివృద్ధి కోసం గలమెత్తే మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని కోరారు.కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మాజీ వార్డ్ సభ్యులు నాగరాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,నాయకులు మన్నెం,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఎమ్మెల్యే అభినందనలు



నవ తెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల ,పిన్నెంచర్ల గ్రామాలలో పదవ తరగతిలో పరీక్షలు ఉత్తమ గ్రేడ్లు సంపాదించిన విద్యార్థులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థులను అభినందించారు. మూలమల గ్రామంలో యేసు, సునీత దంపతుల కుమారుడు కే సత్యానందం ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ పాఠశాలలో విద్యను అభ్యసించి 9.3 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తులసిరాజు నల్లగొండ శ్రీనివాసులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలో శాంతాబాయి అనే ఆ వివాహిత కొన్ని రోజులుగా అస్వస్థతకు గురై చనిపోయారు.ఈ విషయం తెలుసుకున్న ఆత్మ కూరు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఇట్టి కుటుంబాన్ని సందర్శించి వారి దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా పలువురు రవికుమార్ యాదవ్ ను అభినందించారు.

భానుడి భగభగ

- జిల్లాలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత
- రోడ్లన్నీ నిర్మానుషం
- ఇంటికే పరిమితమైన జనం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. జిల్లాలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాలు బయట పెడదామంటే వెన్నులో వణుకు పుడుతుంది. వడగాలులకు కళ్ళు బైర్లు కమ్ము తున్నాయి. వచ్చే రోహిణీ కార్తెలో ఎలా ఉంటుందని భయపడి పోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి విపరీతమైన వేడితో పాటు ఉక్కపోతతో నాన్న అవస్థలు పడుతున్నారు. సాయంత్రం 6 వరకు భానుడు బగ్గుమంటున్నాడు. సూ ర్యుడు అస్తమించిన కూడా 7 గంటల వరకు రోడ్లమీద వేడి తగ్గడం లేదు. రాత్రిపూటలో కూడా గాలివీచడం లేదు రాత్రంతా ఉడక పో తతో నాన అవస్థలు పడుతున్నారు. ఇక పిల్లలు, వృద్ధులు తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. అయితే పిల్లలు ఒక దగ్గర ఉంటారా సందు దొరికితే చాలు రోడ్లు ఎక్కుతున్నారు వారిని అదుపు చేయడం తల్లిదండ్రులకు ఇబ్బందులుగా మారింది. ఉదయం 9 గంటల లోపే పనులన్నీ సక్కదిద్దుకొని కూలర్స్, ఫ్యాన్ల కింద వాలిపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే తప్ప బయటికి రావడం లేదు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి కొబ్బరి బోండాలు , కుల్ డ్రింక్స్ ,జ్యూస్, ల తో కొంత ఉప శమనం పొందు తున్నారు. ఇంకా వారం రోజుల పాటు ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కిరాణా షాపులు, వివిధ వ్యాపారాలు మూతపడుతున్నాయి.

ప్రచారంలో దూసుకెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి



మక్తల్ : నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో దూసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి అధ్యక్ష తన తన నివాసంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేపటి నుంచి ప్రతి పల్లెలో ప్రతి విలేజ్లో బీ ఆర్.ఎస్ నాయకులు , కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి వేయించమని మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, బీ.ఆర్.ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు

ఆర్థిక సాయం..

ఇటిక్యాల :కోదండపురం గ్రామంలో గురువారం బోయ పుల్లన్న అనారోగ్యంతో మృతి చెం దాడు. ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. నీలి శ్రీనివా సులు ఆయన పార్థీవ దేహానికి నివాళు లర్పించి బాధిత కుటుంబానికి రూ. 5000 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జై చంద్ర రెడ్డి , పుటాన్ దొడ్డి వెంకటేష్, కొండ పేట నరసింహ , తిమ్మాపురం బలరాం , యువరాజు పుల్లారెడ్డి , శ్రీని వాసరెడ్డి , కోదండపురం నరసింహ ,బజార్న్న లు ఉన్నారు. అదేవిధంగా కోదండ ప్రోగ్రాంలో మృతి చెందిన పుల్లన్న పార్తివదేహానికి పోతురాజు శంకరమ్మ సేవా ట్రస్ట్ చైర్మన్ సోమ నాద్రి కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయహనుమంతు, ఖాజావలి, ముష్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

